సూర్య
www.suryaa.com
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
గురువారం,14 నవంబర్ 2024


# పంపా రిజర్వాయర్ గేట్లకు యుద్ధప్రాతిపదికన మరమ్మతులు



– పంపా రిజర్వాయర్ క్రింది ఆయకట్టుకు ఈ రబీలో సాగునీటి విడుదలకు అవకాశం లేదు
– జిల్లా కలెక్టర్ షణ్మోహన్

**కాకినాడ, మేజర్ న్యూస్ :** పోలవరం ప్రోజెక్టను సత్వరం పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంకల్పానికి అనుగుణంగా, ఈ ప్రాజెక్ట్‌లో భాగమైన పుష్కర లిఫ్ట్ ఇరిగేషన్ పథకంలో పంపా రిజర్వాయర్‌కు ఎగువన అసంపూర్తిగా ఉన్న అక్విడక్ట్ నిర్మాణాన్ని ఈ సీజనులో చేపట్టడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ తెలిపారు. అలాగే ఇటీవల వరదల సమయంలో దెబ్బతిన్న పంపా రిజర్వాయర్ గేట్లకు ఈ సీజనులోనే మరమ్మతులు నిర్వహించి యుద్ధప్రాతిపదికన పునరుద్ధరించేందుకు స్టేట్ డిజాస్టర్ మేనేజ్మెంట్ ఫండ్ నుండి రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేసిందని ఆయన తెలియజేసారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యతలైన ఈ రెండు పనులను అత్యవసరంగా ఈ సీజనులోనే నిర్వహించవలసిన దృష్ట్యా, పంపా రిజర్వాయర్ ప్రాజెక్ట్ క్రింద ఆయకట్టుకు ఈ రబీ సీజనులో సాగునీటి విడుదల ఉండదని జిల్లా కలెక్టర్ తెలియజేశారు. రైతుల దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని గైకొన్న నిర్ణయానికి పంపా ఆయకట్టు రైతులందరూ సహకరించాలని ఆయన కోరారు. ఈ రబీ సీజనులో రైతులు అపరాల సాగు మాత్రమే చేపట్టాలని పంపా ఆయకట్టు రైతులను కోరుతూ, ఇందుకు అవసరమైన విత్తనాలు, సలహాలను వారికి అందించాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు.

# హైందవ ధర్మ పరిరక్షణకు కృషి చేయాలి







– ఊట్లలో ఘనంగా వన్ సమారాధన

**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** హైందవ ధర్మ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషిచేయాలని విశ్వహిందూధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. రంపచోడవరం మండలం ఊట్ల గ్రామంలో బుధవారం ఘనంగా వన సమారాధన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆటపాటలతో మహిళాలు, చిన్నారులు అలరించారు. విశ్వహిందు ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు అధ్వర్యంలో రంపచోడవరం మండలం ఊట్ల గ్రామంలోని స్వయంబూగా వెలిసిన శ్రీ మల్లికార్జున స్వామివారి ఆలయం వద్ద బుధవారం నిర్వహించిన వన సమారాధన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి గ్రామస్థులు, ప్రజలు, అభిమానులు, శ్రేయభిలాషులు, భారీగా తరలివచ్చారు. తొలిత కంబాల శ్రీనివాస రావుకి ఊట్ల స్పరంచ్ ముగ్రం లక్ష్మి, గ్రామస్థులు హారతులు పట్టి పూలమాలలతో ఘన స్వాగతం పలికారు. శివాలయంలోని శ్రీ మల్లికార్జున స్వామి వారిని దర్శించుకుని ఆలయ వద్ద ఉన్న ఉసిరి చెట్టు వద్ద కంబాల శ్రీనివాసరావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన పలు ఆట పోటీలను ఆయన ప్రారంభించారు. ఆటల పోటీల్లో మహిళలు, చిన్నారులు, గ్రామస్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీల్లో గెలుపొందినవారికి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ కార్తీక మాసం యొక్క విశిష్టత, ఉసిరి చెట్టు ప్రాముఖ్యతను గ్రామస్థులకు వివరించారు. ఉసిరికాయని ప్రతి ఒక్కరు భోజనాల్లో అలవాటు చేసుకోవాలని అన్నారు. హైందవ ధర్మ పరిరక్షణ ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. మన ధర్మం యొక్క ప్రాముఖ్యత, కట్టు, బొట్టు విధానం సాంస్కృతి అలవాట్లు గురించి తెలుసుకోవాల్సిన అవస్యకత ఎంతైనా ఉందన్నారు. తనకు అన్ని మతాలు, కులాలు ఒకటేనని, ఎవరిని కూడా తాను విమర్శించన్నారు. రామసేన సంస్థ ద్వారా కులమతాలకు అతీతంగా వందలాది సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నానన్నారు. కొంతమందిదుర్మార్గులు,భారతదేశాన్ని దోచుకోవడం కోసం,హిందూ ధర్మాన్ని నాశనం చేయడం కోసం ప్రయత్నిస్తున్నారని, మనమందరం మేలుకోకపోతే ప్రమాదం పొంచి ఉందన్నారు. హైందవ ధర్మం ఎంతో విషయ పరిజ్ఞానం ఉన్న శక్తి వంతమైనదని తెలిపారు. హిందూ ధర్మం పరిరక్షణ కోసం రాబోయే కాలంలో ప్రతి గ్రామంలో ప్రజలకు వివరిస్తానని పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు మామిడి అయ్యప్ప, ఇనకోటి బాపన్న దొర, తామర్ల రాంబాబు, డాక్టర్ వల్లూరి జగన్నాధ రావు శర్మ, కట్టా నూకేశ్వర విజయ్ కళ్యాణ్, గోకవరం గ్రామ పెద్ద దాసరి తమన్న దొర, బీజేపీ జిల్లాప్రధాన కార్యదరి మట్టా మంగరాజు, గోకవరం బీజేపీ మండల అధ్యక్షులు సత్తి వెంకటరెడ్డి, ధర్మ రాజు, ఎంపీటీసీ సభ్యురాలు కుమారి, మడకం బాపన్న దొర, చోడి సోమన్న దొర, కారం బుల్లబ్బాయి దొర, మడకం శ్రీనివాస రావు దొర, వెదురుపల్లి వెంకన్న, వేముల సన్నీ బాబు, దేవిచౌక్ కమిటీ సభ్యులు, సేవకులు పాల్గొన్నారు.

## ఎన్‌పిసిఐ బ్యాంకు ఖాతాలు లింక్ చేయించండి



**అల్లవరం, మేజర్ న్యూస్ :** ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ బి.కృష్ణ మోహన్ పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్స్, వెల్ఫేర్ అసిస్టెంట్స్, ఫీల్డ్ అసిస్టెంట్లుతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రామాల్లో బ్యాంక్ ఖాతా లేనివారిని గుర్తించి వారికి బ్యాంక్ లేదా పోస్ట్ ఆఫీసులో ఖాతా తెరిపించి అనంతరం నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు అనుసంధానం చేయించి ఆ వివరాలు వెల్ఫేర్ అసిస్టెంట్స్ లాగిన్‌లో అప్డేట్ చేయాలని ఆదేశించారు. 2 రోజుల్లో 90 శాతం పురోగతి ఉండాలన్నారు. ప్రతి ఇంటిని యాప్‌లో జియో కో-ఆర్డినేట్‌లతో ఫోటో తీయాలన్నారు. విద్యార్థులకు అపార్ కార్డులు నమోదులో సహకరించాలన్నారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ బి.కృష్ణమోహన్, పంచాయతీ కార్యదర్శులు రాజ్ మోహన్, శ్రీనివాస్, మల్లాయమ్మ, డిజిటల్ అసిస్టెంట్స్, వెల్ఫేర్ అసిస్టెంట్స్, ఫీల్డ్ అసిస్టెంట్స్ పాల్గొన్నారు.

## ప్రజలపై భారం మోపుతున్న కూటమి ప్రభుత్వం




**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** ప్రజలను కష్టాల నుండి బయట పడేస్తామని అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ప్రజలపై భారాలు మోపుతుందని, సిపిఎం నాయకులు విమర్శించారు. ప్రజాపోరు యాత్రలో భాగంగా పెద్దాపురం మెయిన్‌రోడ్‌లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు నీలపాల సూరిబాబు మాట్లాడుతూ కరెంటు ఛార్జీలు వైసిపి ప్రభుత్వం పెంచి, ప్రజలను ఇబ్బందులకు గురి చేసిందని, ఎన్నికల ముందు ప్రకటించిన చంద్రబాబు నేడు ప్రజలపై 20వేల కోట్ల భారం పెంచిందన్నారు. ఇసుక ఉచితమని ప్రకటించి, అత్యంత ఎక్కువ ధరలకు అమ్ముతుందని, భవన నిర్మాణ రంగం మీద ఆధారపడిన ప్రజలును రోడ్డున పడేసిందన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను కాపాడటానికి కంకణం కట్టుకున్నానని ప్రకటించిన కూటమి ప్రభుత్వం కనీసం మాట్లాడటం లేదన్నారు. పెద్దాపురం ప్రభుత్వా సుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. 14వ తేదిన తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించడం జరుగుతుందని సూరిబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిరపురపు శ్రీనివాస్, దారపురెడ్డి కృష్ణ, నెక్కల నరసింహమూర్తి, కూనిరెడ్డి అప్పన్న, గడిగట్ల సత్తిబాబు, దారపురెడ్డి క్రాంతికుమార్, డి.సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన ఏకాహాం కార్యక్రమం



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం మండలం, గోరింట గ్రామంలో పెదరామాలయం వద్ద 63వ వార్షికోత్సవంలో భాగంగా నిర్వహించిన ఏకాహాం కార్యక్రమం బుధవారం ఉదయం 6 గంటలతో నిర్విరామంగా ముగిసింది. ఈ ఏకాహా కార్యక్రమంలో గ్రామ పురోహితులు గోవిందవర్జుల శ్రీనివాస శర్మ ఆధ్వర్యంలో పూజాకార్యక్రమం నిర్వహించారు. శ్రీ శివరామ బాలభక్త భజన సమాజం సభ్యులు, ఓంశక్తి మహిళా భజన సమాజం, షిరిడి సాయి మహిళా భజన సమాజం, మల్లాం, గుడివాడ, కట్టమూరు, వివిధ గ్రామాల భజన సమాజాలు పాల్గొన్నాయి.

## 2025-26 సంవత్సరానికి రైతులకు అందించే రుణ పరిమితులను ప్రతిపాదించాలి



**కాకినాడ, మేజర్ న్యూస్ :** వ్యవసాయ అనుబంధ రంగాల్లో పెట్టుబడి, ఉత్పాదక వ్యయం, ఇన్‌ఫుట్ ధరల పెరుగుదల వంటి అంశాల ఆధారంగా 2025-26 సంవత్సరానికి రైతులకు అందించే రుణ పరిమితులను ప్రతిపాదించాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి అధికారులకు సూచించారు.
బుధవారం కలెక్టరేట్‌లో జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ఆధ్వర్యంలో జిల్లా స్థాయి టెక్నికల్ కమిటీ (డీఎల్టీసి-2025-26) సమావేశాన్ని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో వ్యవసాయ, ఉద్యాన, పట్టు, పాడి, మత్స్య కార్యకలాపాలు చేపట్టే రైతులకు ఉత్పాదక వ్యయం, రాబడులు ఆధారంగా బ్యాంకుల ద్వారా అందించే రుణపరిమితులను ఆయా శాఖల జిల్లా అధికారులు కమిటీకి వివరించారు. ఉత్పాదక వ్యయంలో కనీసం 60 శాతం పంట రుణాలుగా అందించేందుకు ఆయా అంశాల క్రింద స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ పరిమితులను కమిటీ నిర్ణయించింది. ప్రధానంగా వరి పంటకు సంబంధించి ఎకరాకు ఖరీఫ్ లో 40 వేలు రూపాయలు, రబీలో 42 వేలు రూపాయలు నిర్ణయించారు. జిల్లాలో రైతులు పండించే వ్యవసాయ ఇతర వాణిజ్య పంటలకు, మత్స్య రంగంలో రొయ్యలు, చేపలు సాగుకు గత ఏడాది నిర్వహించిన పెట్టుబడి మొత్తాలను ఈ సంవత్సరం యధాతథంగా ఆమోదించారు. పశుసంవర్ధక శాఖ ద్వారా పశు కేసీసీ లబ్ధిదారులకు పాడి గేదేలకు 30వేల రూపాయలు, పాడి ఆవులకు 25వేలు వర్కింగ్ క్యాపిటల్ గా నిర్ణయించారు. కమిటీ నిర్ణయించిన స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ పరిమితుల ప్రతిపాదనలను రాష్ట్ర కమిటీ ఆమోదానికి పంపాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులకు ఈ సందర్భంగా సూచించారు.ఈ సమావేశంలో డీసీసీబీ సీఈవో ఆర్.వి.నరసింహారావు, వ్యవసాయశాఖ జేడీ ఎన్.విజయ్ కుమార్, పశుసంవర్ధక శాఖ జేడీ ఎస్.సూర్యప్రకాశరావు, మత్స్య శాఖ జేడీ కరుణాకర్, సరికల్చర్ డీడీ బి.గీతారాణి, హార్టికల్చర్ అధికారిణి కె.శైలజ, ఎస్బీఐ డీప్యూటి రీజనల్ హెడ్ నారాయణ, లీడ్ బ్యాంక్ అధికారులు, ఇతర బ్యాంకుల అధికారులు, అభ్యుదయ రైతులు ఆర్.నవీన్ కుమార్, కె.మంగరాజు, డీసీసీబీ బ్యాంకు జీఎం పి.ప్రవీణ్ కుమార్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.


## జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా సాగునీటి సలహా మండలి సమావేశం





**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడ జిల్లాలో గోదావరి తూర్పు డెల్టా, పిఠాపురం బ్రాంచి కెనాల్, ఏలేరు రిజర్వాయర్ వ్యవస్థల క్రింద 2024-25 రబీ సీజనులో ఫసలీ-1434 పంటలకు పూర్తి ఆయకట్టుకు సాగునీరు సరఫరా చేసేందుకు జిల్లా సాగునీటి సలహా మండలి తీర్మానించింది.
బుధవారం ఉదయం కలెక్టరేట్ వివేకానంద సమావేశ హాలులో కాకినాడ జిల్లా సాగునీటి సలహా మండలి సమావేశం జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి అధ్యక్షతన జరిగింది. సమావేశంలో ఇరిగేషన్ ఎస్ఈ జి.శ్రీనివాస్ గోదావరి, ఏలేరు ఇరిగేషన్ వ్యవస్థలలో ప్రస్తుతం ఉన్న నీటి నిల్వ పరిమాణాలను వివరించి, ఈ వ్యవస్థల క్రింద పూర్తి ఆయకట్టులకు రబీ సీజనులో సాగునీరు అందించేందుకు తగిన నిల్వలు ఉన్నాయని తెలియజేశారు. ఈ మేరకు గోదావరి తూర్పు డెల్టా పరిధిలోని 1,05,341 ఎకరాలు, పిఠాపురం బ్రాంచి కెనాల్ క్రింద 32,507 ఎకరాలు, ఏలేరు రిజర్వాయర్ క్రింద 53,017 ఎకరాలు వెరసి 1,90,865 ఎకరాల ఆయకట్టుకు రబీ సాగునీరు అందించేందుకు ఆయన ప్రతిపాదించగా జిల్లా కలెక్టర్ ఆమోదం తెలిపారు. వచ్చే డిశంబరు 1 నుండి ప్రారంభమైయ్యే రబీ సీజనులో ఈ ఆయకట్టుల రైతులు డిశంబరు-31వ తేదీ నాటికి నాట్లు వేసుకుని, 2025 మార్చి 31 లోగా పంటలను పూర్తి చేసుకోవాలని ఆయన కోరారు. రబీ పంటలకు నీటి విడుదలలోపు జిల్లాలోని సాగునీటి వ్యవస్థల పటిష్టీకరణ కొరకు 6 కోట్ల నిధులతో మంజూరు చేసిన పనులన్నిటినీ పూర్తి చేసి, బిల్లులు ఆమోదం కొరకు సమర్పించాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. అలాగే రానున్న వేసవిలో త్రాగునీటి ఎద్దడి తలెత్తకుండా జిల్లాలోని సమ్మర్ స్టోరేజిలన్నిటిని డిశంబరులో ఒకసారి, మార్చిలో మరోసారి పూర్తి స్థాయికి నింపాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులకు సూచించారు. ఇటీవల ఎదురైన వరదల సందర్భంగా సాగునీటి వ్యవస్థలను సమర్ధవంతంగా కాపాడి, రబీ పంటలకు ఇబ్బంది లేకుండా సాగునీటిని నిల్వలను నిలిపినందుకు ఇరిగేషన్ అధికారులు అందరినీ జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా అభినందించారు.ఈ సమావేశంలో కాకినాడ ఆర్డిఓ ఎస్.మల్లిబాబు, పెద్దాపురం ఆర్డిఓ కె.శ్రీరమణి, పోలవరం ఎల్ఎంసి ఎస్ఈ పి.ఏసుబాబు, ఏలేరు ఇరిగేషన్ డివిజన్ ఈఈ జి.శేషగిరిరావు, వ్యవసాయ శాఖ జెడి ఎన్.విజయకుమార్, ఇరిగేషన్, ఆర్డబ్ల్యూఎస్, మత్స్య తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వ్యాపారస్తులకు ఓఎన్‌డీసీ ఓ వరం



– అదనపు కమిషనర్ కె.టి.సుధాకర్

**కాకినాడ, మేజర్ న్యూస్ :** డిపార్టుమెంటు ఫర్ ప్రమోషన్ ఆఫ్ ఇండస్ట్రీస్ అండ్ ఇంటర్నల్ ట్రేడ్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో ఏర్పాటైన ఓపెన్ నెట్ వర్క్ ఫర్ డిజిటల్ కామర్స్‌లో ప్రతి వర్తకుడు చేరి, డిజిటల్ వ్యాపార కార్యక్రమాలు సులువుగా నిర్వహించుకోవాలని కాకినాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ కె.టి.సుధాకర్ సూచించారు. ఓపెన్ నెట్ వర్క్ ఫర్ డిజిటల్ కామర్స్(ఓఎన్‌డీసీ)పై కాకినాడ నగరంలోని మర్చంట్ అసోసియేషన్ సభ్యులు, చాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులతో బుధవారం మెప్మా ఆధ్వర్యంలో స్మార్ట్ సిటీ కార్యాలయంలో జరిగిన గూగుల్ వర్చువల్ మీటింగ్‌లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏపీలో స్వయం సహాయక సంఘాలు తయారు చేసిన ఉత్పత్తులు కూడా ఈ డిజిటల్ కామర్స్ ఆన్లైన్ నెట్ వర్క్ ద్వారా మార్కెట్ చేసుకునే వెసులుబాటు ఉందన్నారు. ఫ్లిప్‌కార్ట్, పేటీఎం, అమోజోన్, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, మేటా సంస్థలతో అనుసంధానించబడి హెల్త్ కేర్ ప్రొడక్ట్ నుంచి ఫిన్ టెక్, అగ్రి బిజినెస్ కర్యకలాపాలు ఓఎన్‌డీసీ ద్వారా నిర్వహిస్తున్నారన్నారు. ఈ ఓన్‌డీసీ నెట్‌వర్క్‌ను రాష్టంలో మెప్మా ఆధ్వర్యంలోని వివిధ నగరపాలక సంస్థలలో అభివృద్ధి పరిచి చిన్న, మధ్య తరహా ఉత్పత్తి, అమ్మకందారులు, కొనుగోలుదారులకు ఆదాయం పెంచాలనే ఉద్దేశంతో ఈ వర్చువల్ మీటింగ్ నిర్వహించామన్నారు. నగరంలో ఉన్న ప్రతి ఒక్క వర్తకుడు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా చాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులు అవగాహన కల్పించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మెప్మా పీడీ బి.ప్రియంవద, డిప్యూటీ కమిషనర్ కె.మనోహర్, సెక్రటరీ శ్రీకాంత్ రెడ్డి, ఎంహెచ్ఓ డాక్టర్ పృథ్వీచరణ్, టీపీఆర్వో శైలజ, సీఎంఎం వెంకట్రాజు, మార్కెటింగ్ టీఈ మంగాదేవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మర్చంట్ అసోసియేషన్, చాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులకు ఓఎన్‌డీసీ, మై స్టోర్ యాప్ కోఆర్డినేటర్ బ్లెస్సీ, ఎస్ఎంసి ఎన్ఎన్ఆర్ శ్రీనివాస్, డీఎంసీ మహాలక్ష్మి ఓఎన్‌డీసీపై శిక్షణ ఇచ్చారు.

## నేషనల్ లెవెల్‌కి ఎంపికైన మోడరన్ జూనియర్ కాలేజీ విద్యార్థి హాసన్



**రామచంద్రపురం, మేజర్ న్యూస్ :** మోడరన్ జూనియర్ కాలేజీ నందు ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న షేక్ హాసన్ నేషనల్ లెవెల్ బాస్కెట్‌బాల్ పోటీలకు ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా హాసన్‌ను మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జి.వి.రావు, ప్రిన్సిపాల్ సి.హెచ్.రాజేష్, వైస్ ప్రిన్సిపాల్ పి.ప్రకాష్, అకాడమిక్ అడ్వైజర్ సి.హెచ్. శ్రీనివాస్ అభినందించారు. ఈ సందర్భంగా జి.వి.రావు మాట్లాడుతూ.. శ్రీకాకుళంలో జరిగిన రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ పోటిల్లో మూడవ స్థానం సాధించిన ఉమ్మడి తూర్పుగోదావరి టీమ్‌లో హాసన్ ఒక ప్లేయర్ అని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ తరపున నేషనల్ లెవెల్ కి ఎంపికైన హాసన్ నవంబర్ 19నుండి జరిగే పోటీల్లో పాల్గొంటాడని తెలిపారు. నేషనల్ లెవెల్‌లో హాసన్ అత్యుత్తమ ప్రదర్శన కనబరచాలని జి.వి.రావు ఆకాంక్షించారు.

## జల ఉత్సవ్, గంజాయి నిర్మూలంపై అవగాహన




**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** జల ఉత్సవ్, గంజాయి సాగు నిర్మూలనపై అవగాహన కార్యక్రమాన్ని రంపచోడవరం మండలం మండల మహిళా సమైక్య ఆధ్వర్యంలో స్థానిక వెలుగు కార్యాలయం వద్ద బుధవారం నిర్వహించారు. జల ఉత్సవ్ కార్యక్రమంలో భాగంగా నీటి సంరక్షణ, నీటిని వృధా చేయకుండా పొదుపుగా వాడుకొనే విషయంపై అవగాహన కల్పించారు. అలాగే సురక్షితమైన నీటిని త్రాగటం వలన కలిగే ప్రయోజనాల గురించి, కలుషితమైన నీరు త్రాగడం వలన కలిగే అనర్ధాలు గురించి స్వయం సహాయక సభ్యులకు అవగాహన కార్యక్రమం జరిగింది. అలాగే గంజాయి సాగు, రవాణా నిర్మూలన గురించి వివరించారు. ముఖ్యంగా యువత గంజాయి తీసుకోవడం వల్ల కలిగే దుష్పరిణామాలు గురించి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రంపచోడవరం ఎంపీడీవో సుందం శ్రీనివాసదొర, ఆర్‌డబ్ల్యుఎస్ జెఇ సురేష్ బాబు, వెలుగు ఏపిఎం స్వామి, సీసీలు మండల సమాఖ్య లీడర్లు, ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## గిరిజన రైతులకు ఉచితంగా చేప పిల్లలు పంపిణీ



**రంపచోడవరం,మేజర్‌న్యూస్:** రంపచోడవరం మండలం పందిరి మామిడి కృషి విజ్ఞాన కేంద్రంలో ఉచితంగా చేప పిల్లలు పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో ముఖ్యఅతిథిగా రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం పాల్గొన్నారు. ఈ సందర్భంగా గిరిజన రైతులకు ఉచితంగా 50 వేల చేప పిల్లలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు వ్యవసాయంతో పాటు చేప పిల్లల పెంపకం చేపట్టి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కోరారు. పందిరి మామిడి కృషి విజ్ఞాన కేంద్రం మత్స్య శాస్త్రవేత్త కె.వీరాంజనేయులు మాట్లాడుతూ ఈ సంవత్సరం బొచ్చు, రాగండి అవతార్ కార్ప్ చేపలు ఎకరానికి 2,500 నుండి 3,000 చేప పిల్లలు వేయాలన్నారు. రైతులు గట్లు వెంబడి గడ్డి మొక్కలు తొలగించుకొని పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. చేపల చెరువులు అభివృద్ధికి పశువుల పేడ, వేరుశనగ చక్క, యూరియా సూపర్ ఫాస్ట్ వంటి ఎరువులు వాడాలన్నారు. మేతగా ఆయిల్ తీసిన తవుడు, వేరుశనగ చక్క మినరల్స్ వాడాలన్నారు. 6-8 నెలల్లో 750 - ఒక కిలో బరువు చేపలు పెంచాలన్నారు. ఈ కార్యక్ర మంలో కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్తలు ఆదిత్య, డాక్టర్ కె.రాజేంద్రప్రసాద్, ఇతర శాస్త్రవేత్తలు, 50 మంది రైతులు పాల్గొన్నారు.

## ఎక్సైజ్ దాడులలో 5000 లీ. బెల్లపు ఊట ధ్వంసం

– 20 లీ. నాటుసారా స్వాధీనం



**పెద్దాపురం,మేజర్ న్యూస్ :** పెద్దాపురం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ప్రొహిబిషన్ & ఎక్సైజ్ అసిస్టెంట్ కమీషనర్ మరియు జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్ రైడ్స్‌లో భాగంగా జగ్గంపేట మండలం, మల్లిశాల గ్రామంలో, పెద్దాపురం మండలంలో కొండపల్లి, మర్లావ, తూర్పుపాకలు గ్రామాలలో దాడులు నిర్వహించి, 5 కేసులు నమోదు చేసి 5000 లీ. బెల్లపు ఊట ధ్వంసం చేసి, 20లీ. నాటుసారా స్వాధీనం చేసుకుని, ఒక నిందితుడిని అరెస్టు చేసినట్లు పెద్దాపురం ఎక్సైజ్ సిఐ కె.వి.వి.డి.అర్జునరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన తెలుపుతూ పెద్దాపురం మండలంలో వివిధ కేసులలో గల పాత ముద్దాయిలను పెద్దాపురం తహశీల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు సిఐ తెలిపారు. ఈ దాడులలో ఎక్సైజ్ ఎస్సై, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
తూర్పుగోదావరి
గురువారం,
14 నవంబర్ 2024


## పిఠాపురంలో విజువల్ పోలీసింగ్



**– ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు చర్యలు చేపట్టిన పోలీసులు**

**పిఠాపురం, మేజర్ న్యూస్ :** పిఠాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ జి. శ్రీనివాస్ మరియు పట్టణ ఎస్సై వి. మణికుమార్ ఆధ్వర్యంలో... పట్టణంలో విజువల్ పోలీసింగ్ కార్యక్రమం చేపట్టారు. విజువల్ పోలీసింగ్‌లో భాగంగా పిఠాపురం పట్టణం ఉప్పాడ సెంటర్ నుండి కోట గుమ్మం, మార్కెట్ మరియు చర్చి సెంటర్ వరకు గల ప్రధాన రహదారి వెంట ట్రాఫిక్ నియంత్రణ చేస్తూ...

రోడ్డుకు ఇరువైపులా ఉన్నటువంటి షాపుల యొక్క ఆక్రమణలను తొలగించారు. వారిపై చట్టరీత్యా కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ప్రజలకు రోడ్డు భద్రత మరియు జాగ్రత్తలపై అవగాహన కల్పించడమైనదని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులు సమాజం, చట్టాలపై అవగాహన పెంచుకోవాలి



పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : విద్యార్థులు సమాజంతో పాటు చట్టాలపై కూడా అవగాహన పెంచుకోవాలని సిఐ క్రాంతికుమార్ తెలిపారు. బుధవారం పెద్దాపురం పట్టణంలోని స్థానిక ఎస్‌కెకెఎం జూనియర్ కళాశాలలో జిల్లా ఎస్‌పి విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు డిఎస్‌పి డి.శ్రీహరిరాజు సూచనల మేరకు ఎస్సై వి.మౌనిక అధ్యక్షతన విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మౌనిక తెలుపుతూ విద్యార్థులు భవిష్యత్‌లో ఉన్నతస్థాయికి ఎదగాలని, సన్మార్గంలో నడుచుకోవాలని, తల్లితండ్రుల కలలను నెరవేర్చే విధంగా మెలగాలని, ఆమె తెలిపారు. ఏదైనా సమస్య ఎదురైనప్పుడు 112, 100కు సమాచారం తెలియజేయాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ చక్రం, చక్రవర్తి, ఉపాధ్యాయులు సిబ్బంది రామకృష్ణ, సత్యనారాయణ, విద్యార్థులు పాల్గొన్నారు.

# డిసిల్టేషన్ పాయింట్స్ వద్ద మెట్రిక్ టన్ను ఇసుక ఖర్చు రూ.229 /-

**– జిల్లా వ్యాప్తంగా ఒపెన్ రిచ్‌లు వారీగా ఖర్చుల వివరాలు ప్రకటించడం జరిగింది**

**– ఫిర్యాదు నమోదు కోసం జిల్లాలో స్థాయిలో 1800-425-540, రాజమండ్రీ డివిజన్ పరిధిలో 0883- 2442344 నెంబర్లు**

**– జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి**

**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** ఇసుక ర్యాంపు వద్ద లోడింగ్ చార్జీల వసూళ్ల విషయంలో అక్కడ విధుల్లో ఉన్న గ్రామ రెవెన్యూ అధికారి ప్రదీప్ వ్యవహార శైలి పై జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి ప్రశ్నించడం జరిగింది.బుధవారం ఉదయం స్థానిక ధవళేశ్వరం గాయత్రి ర్యాంపు, వేమగిరి తదితర ప్రాంతాల్లో జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా పర్యటించడం జరిగింది. అక్కడ వినియోగదారులతో, లారీ డ్రైవర్లుతో మాట్లాడి వివరాలు తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, ఇసుక సరఫరా విధానంలో అధిక మొత్తంలో ఖర్చులు వసూళ్లు పై వినియోగదారులు, లారీ డ్రైవర్లు ఇచ్చిన ఫిర్యాదులను రికార్డు చెయ్యాలని అక్కడి సిబ్బందిని ఆదేశించడం జరిగిందన్నారు. ఇసుక సరఫరా విధానంలో అత్యంత పారదర్శకత తో వ్యవహరించాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న డి సిల్టేషన్ పాయింట్స్ వద్ద టన్ను ఇసుక ఖర్చు కింద రూ.229 మేర నిర్ణయించడం జరిగిందన్నారు. అదే విధంగా వాహనంలోకి ఇసుక



లోడింగ్ ఖర్చు కూడా వినియోగదారులు చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఈ క్రమంలో హేతుబద్ధత కలిగి ఖర్చుల నిమిత్తం చెల్లింపులు జరపాలని కోరారు. అయితే ఇదే క్రమంలో ఖర్చులను ఇష్టానుసారం నిర్ణయించ రాదని స్పష్టం చేశారు.

బోట్స్ మ్యాన్ సొసైటి ల సభ్యులు ఇసుక త్రవ్వకం జరిపి వొడ్డుకు చేర్చడం జరుగుతుందని, ఎక్కడ నుంచి లారీలలోకి ఆ లోడింగ్ చెయ్యడం జరుగుతుందని పేర్కొన్నారు.

జిల్లాలో గుర్తించిన డిసిల్టేషన్ పాయింట్స్ వద్ద మెట్రిక్ టన్ను ఇసుక ఖర్చు రూ.229 /- గా నిర్ణయించినట్లు జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి తెలియ చేశారు. అదే క్రమంలో బోట్స్ మ్యాన్ సొసైటి లు ఓపెన్ రిచ్ ల వద్ద ఇసుక త్రవ్వకాలు ఖర్చులను నిర్ణయించినట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఎమ్ ప్యానల్ అయిన బోట్స్ మ్యాన్ సొసైటి ఒపెన్ రిచ్ ల వారీగా ఖర్చుల వివరాలు ప్రకటించడం జరిగిందన్నారు. నిర్ణయించిన ఖర్చుల కంటే ఎక్కువగా వసూళ్లు చేసిన, వాహనాలకు లోడింగ్ చెయ్యకపోయినా, ఎటువంటి ఆటంకం కలిగించిన ఫిర్యాదు చెయ్యాలని కలెక్టర్ ప్రశాంతి విజ్ఞప్తి చేశారు. ఫిర్యాదు నమోదు కోసం జిల్లాలో స్థాయిలో 1800-425-540 , రాజమండ్రీ డివిజన్ పరిధిలో 0883-2442344 నెంబర్లు అందుబాటులో ఉంచామన్నారు.

– ఓపెన్ రిచ్ ల వద్ద త్రవ్వకాలు ఖర్చులు...

రీచ్‌పేరు,టన్నుకు నిర్ణయించిన ఖర్చుల వివరాలు రీచ్ లు వారీగా వేమగిరి-కడియపులంక రూ.61.37, వంగలపూడి -1రూ.67.59, వంగలపూడి -2 రూ.70.19 , ములకల్లంక- కాటవరం రూ.61.36 , తీపర్రు -2 రూ.96.02 , తీపర్రు -3 రూ. 96.02 , ముక్కామల -2 రూ.116.49 , కాకరపర్రు-1 రూ.117.02, పందలపర్రు రూ.104.42,జీడిగుంట రూ.81.32 , పెండ్యాల-కానూరు రూ.68.96 , కుమారదేవం రూ.80.27 , చిడిపి రూ.78.17 , కుమారదేవం-1 రూ.78.17, కుమారదేవం-3 రూ. 91.82 , వేగేశ్వరపురం రూ.69.76లు కలెక్టర్ వెంట ఎడి మైన్స్ డి ఫణి భూషణ్ రెడ్డి , ఇతర అధికారులు, రెవెన్యు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## డయాఫ్రమ్ వాల్ మీద ఉన్న శ్రద్ధ నిర్వసితుల మీద లేదా..?



**కూనవరం, మేజర్ న్యూస్ :** కూనవరం-మండలంలోని కొండాయి గూడెం గ్రామంలో శాఖ మహా సభ జరిగింది.ముందుగా సీతారాం ఏచూరి చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఎంపీటీసీ జయసుధ ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు. అనంతరం నూతన శాఖ కార్యదర్శిగా రమ్య ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.సీపీఎం పార్టీ మండల కార్యదర్శి పాయం సీతారామయ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి డయాఫ్రమ్ వాల్ మీద ఉన్నా శ్రద్ధ నిర్వసితుల పట్ల లేదా అని ప్రశ్నించారు.2025 కల్లా దయా ఫ్రమ్ వాల్ నిర్మాణం పూర్తి చేయాలని ఆదేశాలు ఇచ్చిన చంద్రబాబు కి నిర్వసితుల బాధలు కనబడటం లేదా అని అన్నారు. పాలకులు, ప్రభుత్వాలు మారుతున్నా నిర్వసితులను పట్టించుకొనే నాధుడే లేడని ఏద్దేవా చేసారు. ఎన్నికలకు మాయ మాటలతో ఓట్లు వేయించి ఇప్పుడు వారు సమస్యలు చెబుతుంటే ఏమి పట్టనట్టు ప్రభుత్వాలు వ్యవహరించడం.తగదని అన్నారు.ఇది ఇలాగే కొనసాగితే నిర్వసితులతో కలిసి పోరాటం చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమం లో జిల్లా కమిటి సభ్యులు మేకల నాగేశ్వరావు, మడకం పొద్దయ్య, కర్నాటి శ్రీనివాసరావు, బాబురావు, మడకం చిన్నబ్బి, ముత్తయ్య, శ్రీను. మునేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## ఏఎఫ్ఎంసి స్కూల్‌లో హరీష్ స్పోర్ట్స్ ఆధ్వర్యంలో క్రీడా సామాగ్రి పంపిణీ



**కాకినాడ, మేజర్ న్యూస్ :** నగరపాలక సంస్థ ఏఎఫ్ఎంసి స్కూల్ విద్యార్థులు ఆటలాడుకునేందుకు క క్రీడా సామాగ్రి కావాలని కోరడంతో వారు ఆడుకునేందుకు క్రీడా సామాగ్రి అందిస్తున్నట్లు హరీష్ స్పోర్ట్స్ అధినేత తలాటం హరీష్ తెలిపారు. కాకినాడ శ్రీనగర్‌లో గల నగరికపాలకు సంస్థ ఏఎఫ్ఎంసి స్కూల్లో హరీష్ స్పోర్ట్స్ ఆధ్వర్యంలో క్రీడా సామాగ్రి పంపిణీ కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి స్కూల్ హెచ్ఎం అనురాధ అధ్యక్షత వహించగా హరి స్పోర్ట్స్ అధినేత తలాటం హరీష్ ముఖ్యఅతిథిగా పాల్గొని స్కూల్ విద్యార్థులకు 16 వేల రూపాయలు విలువ చేసే క్రీడా సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా హరీష్ మాట్లాడుతూ మంగళవారం స్కూల్లో పేద విద్యార్థులకు సైకిల్ పంపిణీ చేసే నిమిత్తం రాగా స్కూల్ విద్యార్థులు ఆట వస్తువుల కావాలని కోరగా తక్షణ స్పందించి విద్యార్థులకు క్రికెట్ బ్యాట్లు, క్యారం బోర్డ్, ఫుట్‌బాల్, వాలీబాల్ అందజేయడం జరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో హరీష్ స్పోర్ట్స్ మిత్రబృందం స్కూల్ అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## టిడిపి సభ్యత్వం, ఎమ్మెల్సీ ఓటింగ్ నమోదు వేగవంతం చేయాలి

**– ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ**



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** స్థానిక రావులమ్మ నగర్‌లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ టిడిపి నాయకులతో సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ నియోజవర్గంలో టిడిపి సభ్యత నమోదు కార్యక్రమంలో వెనకబడ్డామని నియోజవర్గం వ్యాప్తంగా 60,000 సభ్యత నమోదు చేయడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ముఖ్యంగా మండల అధ్యక్షులు బాధ్యత తీసుకుని క్లస్టర్ ఇన్చార్జిలు తో కలిసి గ్రామాల్లో సభ్యత్వ నమోదు చేపట్టాలని సభ్యత్వం తీసుకున్న వారికి ఐదు లక్షల రూపాయలు ప్రమాద భీమా వస్తుందని దానితోపాటు ప్రభుత్వం ఇచ్చే చంద్రన్న భీమా 10 లక్షల రూపాయలు మొత్తం 15 లక్షల రూపాయలు అందుతుందని తెలియజేశారు. అదేవిధంగా మనకు బాగా కావలసిన పే రాబత్తుల రాజశేఖర్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా మనమే పోటీ చేస్తున్నామని చంద్రబాబు నాయుడు దగ్గర నుండి సీటు కూడా తెప్పించడం జరిగిందని కాబట్టి పదివేల పట్టబద్రుల ఓట్లు నమోదు చేయించి రాజశేఖర్ గెలుపు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ద్వాదశ జ్యోతిర్లింగాల ప్రతిష్ట..



**ఏలేశ్వరం, మేజర్ న్యూస్ :** లింగంపర్తి గ్రామంలో శ్రీ పార్వతీ భోగేశ్వర స్వామి వారి ఆలయంలో ద్వాదశి జ్యోతిర్లింగాల విగ్రహాలను శ్రీ వివేకానంద సేవా సమితి సభ్యులు,శ్రీ లలిత మాతృశ్రీ సంఘ సభ్యులు ఆధ్వర్యంలో బుధవారం ప్రతిష్ఠించారు. ఈ సందర్భంగామైరాల నాగేశ్వరరావు మాట్లాడుతూ హైందవ ధర్మంలో అత్యంత ప్రాముఖ్యత కలిగిన కార్తీకమాసంలో ద్వాదశ జ్యోతిర్లింగాలను ప్రతిష్ఠించడం పూర్వజన్మ సుకృతంగా ఆయన అభివర్ణించారు. ప్రతి ఒక్కరూ భక్తి మార్గంలో ప్రశాంతమైన జీవితం సాగించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ ప్రతిష్ట లో సహకరించిన వారందరికీ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంపన సూరిబాబు, పి.కృష్ణ, శివప్రసాద్, పాబోలు దేవి, ఆలయ అర్చకులు, శ్రీ లలితా మాతృశ్రీ సంఘ సభ్యులు,భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం వివేకానంద సేవా సమితి ఏర్పాటుచేసి పలు స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న మహిళల నాగేశ్వరరావును శ్రీ లలిత మాతృశ్రీ సంఘం మహిళలు దుస్సాలువతో సత్కరించారు.

# సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో "ప్రజా పోరు"



**– ఎన్నికల హామీలను కూటమి ప్రభుత్వం అమలు చేయాలి -డి.శేషు బాబ్జి**

**పిఠాపురం, మేజర్ న్యూస్ :** ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం అమలు చేయాలని సిపిఎం నాయకులు డి. శేషుబాబ్జి డిమాండ్ చేశారు. సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ నవంబర్ 8 నుండి 15 వరకు నిర్వహిస్తున్న ప్రజా పోరు పిలుపులో భాగంగా... పిఠాపురం స్థానిక నందూరు ప్రసాదరావు భవనం నుంచి స్థానిక బంగారం రావి చెట్టు సెంటర్ వరకు కరపత్రాలు ద్వారా ప్రచారం నిర్వహించారు. అనంతరం ఉప్పాడ బస్టాండ్ వద్ద కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సిపిఎం పార్టీ జిల్లా నాయకులు డి. శేషు బాబ్జి మాట్లాడుతూ... సూపర్ సిక్స్ పథకాలు ప్రవేశపెట్టి ఒక పథకం పెన్షన్ 4000 పెంచారని, మద్యం విచ్చలవిడిగా అధిక ధరలకు అమ్ముతూ... ప్రజలు ఆరోగ్యాన్ని ఆసుపత్రుల పాలు చేస్తున్న విధానాన్ని సిపిఎం పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇటీవల భారత రాజ్యాంగ మౌలిక స్ఫూర్తికి వ్యతిరేకంగా జమిలి ఎన్నికలు తీసుకొస్తున్న విధానాన్ని వ్యతిరేకిస్తున్నామని, కేంద్ర ప్రభుత్వం రూ. 15 వేల కోట్ల రూపాయలు ఆంధ్ర ప్రదేశ్ కి ఇస్తాం అని చెప్పిన దాన్ని కూటమి నాయకులు ఆలోచన చేయాలని, వారిచ్చేది ఫండ్ కాదు అప్పే తప్ప మరొకటి కాదని ప్రజలకు తెలియజేస్తున్నామన్నారు. ఎన్నో హామీలను ఇచ్చి వాటిని అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కుంచే చిన్న, కోనేటి రాజు, కె. నాగేశ్వరరావు, మణి, విశ్వనాథం, జి. వీరబాబు, రాజు, నందీశ్వరరావు, సూర్యనారాయణ, మణి కంఠ, శ్రీను, సీరం రాజేష్, డి.సత్యనారాయణ, గోవిందాచారి, స్టాలిన్, సత్య నారాయణ, కె. రాజబాబు. నాగు తదితరులు పాల్గొన్నారు .

# 104 ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

**– సమస్యల పరిష్కారానికై అంబేద్కర్‌కు వినతి పత్రం**



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** 104లో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యల పరిష్కారానికై రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు పిఠాపురం మండలం నర్సింగపురంలో భారతరత్న డా.బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. 104 రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేట్ల రాంబాబు పత్రికా ప్రకటన విడుదల చేశారు. బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం లో కార్మికుల హక్కులు ప్రయోజనాలను ఈ ప్రభుత్వం నీరు గార్చే ప్రయత్నలు చేస్తుందని, ఆంధ్రప్రదేశ్ ఆర్థిక పరిస్థితి దృష్టిలో ఉంచుకొని రాష్ట్రము లోని 104సేవలు ప్రైవేట్ ద్వారా కాకుండా ప్రభుత్వం నిర్వహించడం వలన కేవలము అరవై వేల రూపాయలుతో నిర్వర్తించవచ్చునని పేర్కొన్నారు. ఈ విధానము ద్వారా ప్రజధనము వృధా కాకుండా చేయవచ్చునని, 13 రోజులుగా నిరసన కార్యక్రమాలు చేస్తున్నా ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి ప్రదర్శించటం చాలా విచారకరమన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ లు స్పందించాలని, గ్రామ గ్రామానికి తిరుగుతూ... నిత్యము పేద ప్రజల ఆరోగ్యం కోసం పాటు పడుతున్న 104 లో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డ్రైవర్‌లు రాఘవ, సంతోష్, డి.ఇ.ఓ. దుర్గా దేవి తదితరులు పాల్గొన్నారు.

# అడవిని కాపాడమే లక్ష్యంగా పని చేస్తా

**– ఫారెస్ట్ రేంజ్ అధికారి ఉషారాణి**



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** అడవిని విలువైన అటవీ సంపదను కాపాడడమే లక్ష్యంగా పని చేస్తున్నామని రాజవొమ్మంగి ఫారెస్ట్ రేంజ్ అధికారి గుమ్మడి ఉషారాణి తెలిపారు. బుధవారం ఫారెస్ట్ రేంజ్ కార్యాలయం వద్ద ఆమె స్థాని విలేకర్లతో మాట్లాడుతూ అక్రమ కలుపరవాణా జరగకుండా ఫారెస్ట్ చెక్ పోస్టులు వద్ద తనిఖీలు పటిష్టం చేస్తా మన్నారు. బేస్ క్యాంప్ సిబ్బందితో గట్టి నిగా ఏర్పాటు చేస్తామన్నారు. మనిషి నెత్తి మీద మోసేఫైర్ వుడ్ తప్ప మరి ఏ విధంగా ఫైర్ వుడ్ తరలించిన సహించేది లేదన్నారు. అలానే వన్యమృగలను వేటాడితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆమె హెచ్చరించారు. సిసిఎఫ్ బి ఎన్ ఎన్ మూర్తి ఆదేశాల మేరకు డిసెంబర్ 1 నుండి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ బ్యాన్ చేయడం పైలెట్ ప్రాజెక్టుగా నిర్వహిస్తామన్నారు. ఇందు నిమిత్తం గ్రామాల్లో అవేర్నెస్ కల్పిస్తా మన్నారు. ప్లాస్టిక్ బదులు జ్యూట్ బ్యాగ్స్, క్లాత్ బ్యాగ్స్ తదితరవి ఉపయోగించుకునేలా ప్రజలకు తెలియజేస్తామన్నారు. ఈ ఏడాది ఎన్ ఆర్ ఈ జి ఎస్ ద్వారా 96,000 బ్యాగుల నర్సరీ పెంచడం జరుగుతుందని దానిమ్మ, జామ, నల్ల మద్ది, కరివేప, నిమ్మ జాతి మొక్కలు నర్సరీ ద్వారా పెంచడం జరుగుతుందని ఎఫ్ ఆర్ ఓ ఉషారాణి అన్నారు. 86,000 పాపం పేట నర్సరీ లోను 10,000 రాజవొమ్మంగి లోను పెంచనున్నట్లు ఆమె తెలిపారు. 2023 లో ఉర్లాకలపాడులో 150 టేక్ బెడ్లు పెంచామని ఈ ఏడాది కాంపా నిధుల నుండిమరో 100 టేకు బెడ్లు పెంచనున్నట్లు ఆమె తెలిపారు.కొండపోడు పేరు మీద అడవిని నరికితే అటువంటి వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు.ఈఏడాది కోటి 20 లక్షలు అపరాధ రుసుమ టార్గెట్ కాగా ఇప్పటికే 10 లక్షలు అపరాధ రుసుమ వసూలు చేయడం జరిగిందన్నారు. నూతన గృహాలకు ఉపయోగించే కలపకు పక్కా రషీదులు అనుమతులు లేనట్లయితే కేసు నమోదు తో పాటు భారీ జరిమానా విధించడం జరుగుతుందని ఎఫ్ ఆర్ ఓ హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎఫ్ ఎస్ ఓ రాము, రైటర్ మధు ఉన్నారు.

## పేదలందరికీ గృహ నిర్మాణ పనులకు సంబంధించి మౌలిక వసతులు కల్పించడం కోసం ప్రత్యేక దృష్టి సారించాలి


**– శనివారం వెలుగుబంద కాలనీ సందర్శన**

**– కలెక్టర్ పి.ప్రశాంతి**




**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** హౌసింగ్ కాలనీల్లో విద్యుత్, త్రాగునీటి సరఫరా , గార్బేజ్ సేకరణ పై కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి తెలియ చేశారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో హౌసింగ్ నిర్మాణాలు, మౌలిక సదుపాయాలు స్థితిగతుల పై సమన్వయ శాఖల అధికారులతో, హౌసింగ్ క్షేత్ర స్థాయి అధికారులతో కలెక్టరు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, హౌసింగ్ లే అవుట్ లలో ఇళ్ళ నిర్మాణాలు వేగవంతం చేసేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యుత్, ఆర్ డబ్ల్యూ ఎస్ శాఖల అధ్వర్యంలో విద్యుత్ లైన్లు, రహదారుల అభివృద్ధి, త్రాగునీరు, అవసరాలకి అనుగుణంగా నీటి సరఫరా, డ్రైనేజీ వ్యవస్థ వంటి మౌలిక సదుపాయాలు కల్పించడం కోసం మూడు అంశాల ప్రాతిపదికన పనులను చేపట్టడం, పూర్తి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. గతంలో ప్రతిపాదించిన పనులను పూర్తి చేసేలా చర్యలు, కొత్తగా గుర్తించిన పనులకి ప్రతిపాదనలు పంపడం, మైనర్ పనులను సంబంధిత గ్రామ పంచాయతీ అధ్వర్యంలో చేపట్టడం జరగాలన్నారు. గతంలో టెంపరరీ విద్యుత్ కనెక్షన్ కి చెంది వాటికీ శాశ్వత కనెక్షన్ గా మార్చడం, అవసరమైన లే అవుట్ లలో విద్యుత్ లైన్లు క్రమబద్ధీకరణ చెయ్యలన్నారు. ఆర్ డబ్ల్యూ ఎస్ కింద టెంపరరీ నీటి సరఫరా కనెక్షన్లు శాశ్వత ప్రాతిపదికన పనులు పూర్తి చెయ్యల్సి ఉందన్నారు. హౌసింగ్ లే అవుట్ లలో మరిన్ని ఇళ్ళ నిర్మాణాలు చేపట్టాలన్నారు. గ్రామ పంచాయతీల పరిధిలో ఇల్ల నిర్మాణాలు చేస్తున్న దృష్ట్యా, పట్టణానికి చెందిన వారికి ఇళ్లు కేటాయించినా, ఆయా ప్రాంతాలలో పారిశుధ్యం, ఇతర నిర్వహణ విషయంలో పంచాయతిలు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. శనివారం సమన్వయ శాఖల అధికారులతో కలిసి వెలుగుబంద హౌసింగ్ లే అవుట్ ను పరిశీలించనున్నట్లు కలెక్టర్ పి ప్రశాంతి తెలియ చేశారు. ఈ సమావేశంలో ఇన్చార్జి హౌసింగ్ పిడి కె ఎల్ శివ జ్యోతి, ఆర్ డబ్ల్యూ ఎస్ ఎస్ ఈ - బి వి గిరి, విద్యుత్ సంస్థ ఎస్ ఈ టి..తిలక్ కుమార్, ఇన్చార్జి జిల్లా పంచాయతి అధికారి ఎమ్. నాగలత , హౌసింగ్ క్షేత్ర స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదిత్యలో రెండవ రోజు "శ్రీ సహస్ర చండీ యాగం



**గండేపల్లి, మేజర్ న్యూస్ :** సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీ ఆవరణ లోని ఆధ్యాత్మిక ప్రాంగణంలో జరుగుతున్న శ్రీ సహస్ర చండీ యాగం రెండవ రోజు ఉదయం 6:55 గంటల నుండి శ్రీ సాయి కోటి నామ లిఖిత మహాయజ్ఞ స్థూపం ఏర్పాటు జరిగినది. విద్యార్థుల అందరూ తాము రాసిన సాయి కోటి రచన పుస్తకాలు స్థూపం లో ఉంచడం జరిగింది. చతుర్వేద పారాయణ పురస్సర ,రుద్రాభిషేకం, చండీ హెూమం,చండీ పారాయణ,నీరాజనం మంత్రపుష్పం తదితర కార్యక్రమాలతో ఆదిత్య ప్రాంగణం వేద ఘోషతో మర్మోగినది ఈ కార్యక్రమం లో ఆదిత్య యాజమాన్యం కుటుంబ సభ్యులు డా.నల్లమిల్లి శేషా రెడ్డి దంపతులు, డా.నల్లమిల్లి సతీష్ రెడ్డి దంపతులు, ఆదిత్య సిబ్బంది భక్తులు పాల్గొని అమ్మ దర్శనం చేసుకున్నారు.

## 450 కేజీల రేషన్ బియ్యం పట్టివేత, కేసు నమోదు

**– తాసిల్దార్ సత్యనారాయణ**



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** మండలంలోని రాజవొమ్మంగి గ్రామ శివారున ఒక ఇంటిలో అక్రమంగా నిల్వ ఉంచిన 450 కేజీల పిడిఎస్ బియ్యం సీజ్ చేసి అతనిపై 6ఏకసు నమోదు చేసినట్లు తాసిల్దార్ అల్లు సత్యనారాయణ తెలిపారు. గ్రామానికి చెందిన పందూరి వెంకటరమణ ఇంటిలో అక్రమబియ్యం దాచి ఉంచినట్లు ఆర్ ఐ చెల్లయ్యమ్మ, విఆర్వో సూర్యకాంతం లకు సమాచారం రావడంతో దాడి చేసి పట్టుకున్నట్లు ఆయన తెలిపారు.

## బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర 48వ బ్రాంచ్ ప్రారంభం

**– బ్రాంచ్ ప్రారంభించిన దేవాదాయ ధర్మదాయ శాఖ డిసి రమేష్ బాబు**



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర 48వ బ్రాంచ్ ను దేవాదాయ ధర్మాదాయ శాఖ డిసి రమేష్ బాబు ప్రారంభించారు. ఆయనతోపాటు శ్రీపాద శ్రీవల్లభ మహాసంస్థానం ఈఓ సౌజన్య ఉన్నారు. డిసి రమేష్ బాబు ముందుగా రిబ్బన్ కట్ చేసి బ్యాంకును ప్రారంభించి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా విజయవాడ జోన్ జోనల్ మేనేజర్ వైద్యనాథ్ మాట్లాడుతూ... పిఠాపురంలో బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర బ్రాంచ్ ను ప్రారంభించాలన్న కల నేటితో నెరవేరిందన్నారు. నేటి నుండి తమ బ్యాంకు యొక్క సేవలందించడానికి ముందుంటామన్నారు.ఈ సందర్భంగా డిసి రమేష్ బాబు మాట్లాడుతూ... మహారాష్ట్ర భక్తులతో ఇక్కడి దేవాలయాలు కిటకిటలాడుతున్నాయని, ఈ బ్యాంకు మహారాష్ట్ర మూలాల నుండి రావడం శుభ పరిణామం అన్నారు. బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్రతో దేవాదాయ ధర్మాదాయకు గత 20 సంవత్సరాలుగా అనుబంధం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ నందిని, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.